ప్రజలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ధర్నాలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కవాడిగూడ: ప్రజలకు కష్టం వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇందిరా పార్కు వద్ద మున్సిపల్ కార్మికులు మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతుగా కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 40 ఏళ్ల క్రితమే కొత్త గూడెంలో మున్సిపల్ కార్మికుల సంఘాన్ని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. మున్సిపల్ పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట ఉద్యోగులు సమానంగా పనిచేస్తారని, వారికి వేలల్లో జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వాలు, వీరికి మాత్రం ఎందుకు చెలిచడం లేదని ప్రశ్నించారు. ఆరోగ్యాలను పణంగా పెట్టి వారి కంటే ఎక్కువగా కష్టపడుతున్న కార్మికులకు కనీస వేతనం లేకపోవడం దారుణమన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పరికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలను రద్దు చేసి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచంద్రన్, ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, రాష్ట్ర కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, కాంతారావు తదితరులుపాల్గొన్నారు.

25నుంచి రసరంజని నాటకోత్సవాలు

నాంపల్లి: రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, రసరంజని సంస్థల సంయుక్త నిర్వహణలో ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు రవీంద్ర భారతిలో నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రసరంజని సంస్థ అధ్యక్షుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ. రమణాచారి అన్నారు. సోమవారం మాసబ్‌ట్యాంక్ నఫీజ్ రెసిడెన్సీలోని కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాటకాన్ని బతికించుకోవడమే లక్ష్యంగా రసరంజని ప్రదర్శించే నాటకాలకు ప్రవేశ రుసుమును వసూలు చేస్తూ ప్రతి నెలా ఒక నాటకాన్ని ప్రదర్శించే సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది రస రంజని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ముఖ్య అతిథిగా అక్కినేని నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు హాజరవుతారని వివరించారు. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల అధ్యక్షత వహిస్తారన్నారు.

అమ్మే మొదటి గురువు

● సామాజిక వేత్త సుధారెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: జీవితంలో అసాధ్యం అనేది లేదని తమ గురువులు నేర్పారు, అది ప్రతి విద్యార్థికి కూడా వర్తిస్తుందని ప్రముఖ సామాజిక వేత్త, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని కావూరి హిల్స్ వేదికగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన వెస్ట్‌బ్రుక్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సుధా రెడ్డి సోమవారం ప్రారంభించారు. ప్రతి పిల్లవాడికి తల్లి మొదటి గురువు, అలాంటి తల్లి హృదయంతో సంజనా ఈ పాఠశాలను వ్యాపార దృక్పథంతో కాకుండా, తల్లిదండ్రుల దృక్పథంతో ప్రారంభించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఫౌండర్ సంజనా రెడ్డి మాట్లాడుతూ.. ఒక తల్లిగా తన వ్యక్తిగత అనుభవం నుంచి ఈ పాఠశాల ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్-2 (20945), ఇనం. 1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదుట, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500 020.

సవరణ

శ్రీ కమలాకర్ రావు పాట్లపల్లి, తండ్రి శ్రీ మల్లికార్జున్ రావు (లేట్) ఖాతాకి సంబంధించిన ఆస్తుల నిమిత్తం 30.04.2026న నిర్వహించేందుకు షెడ్యూల్ చేయబడిన ఇ-వేలంలో పాల్గొనేందుకు ప్రజలను కోరుతూ 23.03.2026న ఈ వార్తా పత్రికలో స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన ప్రచురించబడినదని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. దీనిని తెలిపిన వాటిని గమనించవలసిందిగా ప్రజలు సూచించబడుతున్నారు.

వేలం తేది 20.04.2026న (23.03.2026న పత్రికలో ప్రచురించబడినది) వేలం తేది 30.04.2026గా చదువుకోవలెను. 23.03.2026 తేదీ గల ప్రచురణలో ఉన్న అన్ని ఇతర వివరాలు మరియు నియమ నిబంధనలు యథాతథంగా ఉంటాయి.

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నేపాలీ పనిమనుషుల వివరాలు ఆరా

బంజారాహిల్స్: ఇటీవల కాలంలో నేపాలీ గ్యాంగ్ సంపన్నుల ఇళ్లల్లో పని మనిషిగా చేరుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారని జూబ్లీహిల్స్ పోలీసులు కాలనీలో అవగాహన కలిగిస్తున్నారు. సోమవారం నందగిరిహిల్స్‌లో ఇంటింటికి వెళ్లి నేపాలి పని మనుషులు, సెక్యూరిటీగార్డ్‌ల వివరాలు తెలుసుకోవడమే కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. అలాగే ఎంపీ ఎమ్మెల్యే కాలనీ, నవ నిర్మాణ్‌నగర్, గాయత్రీహిల్స్ కాలనీలో నేపాలీ పని మనుషులపై అవగాహన కలిగిస్తూనే జాగ్రత్తలు సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

■ సిల్వర్ ఓక్ విల్లాస్, చెర్లపల్లి ఎంపిక చేసుకోండి -క్లబ్ హౌస్, జిమ్, స్విమ్మింగ్ పూల్, తోటలతో 3BHK డూప్లెక్స్ ఇళ్లు. ECIL నుంచి కేవలం 5 కి.మీ. దూరంలో సైట్ విజిట్: 9618247247 [HA-872]

PLOT FOR SALE

■ సువర్ణావకాశం మీ కలల ప్లాట్ కేవలం 4 లక్షల రూపాయలు మాత్రమే. సాగర్ హైవేకి అందుబాటులో ఉన్నది. ప్లాట్ తీసుకున్న కస్టమర్‌కు 1 గ్రామ్ గోల్డ్ ఫ్రీ. Ph: 9494477281. [HA-1146]

■ మేడిపల్లిలో 100 గజాలు అమ్మకానికి కలదు. గజం కేవలం 35,000 మాత్రమే. క్లియర్ టైటిల్, డబ్బులు అర్జెంటుగా అవసరం ఉన్నది. Ph: 8106826332. [HA-1147]

Services

■ శింగో కంపెనీ:లోన్స్, ప్రాపర్టీ లోన్స్, ప్రాజెక్ట్ లోన్స్, పర్సనల్ లోన్స్, అగ్రికల్చర్ ప్రాజెక్టు లోన్స్, బిజినెస్ టేక్ అవర్ లోన్ & లోన్ ఏజెంట్ కావలెను. జీతం+కమీషన్. ✆ 9050130793 [G-233]

OLD AGE HOME

■ వృద్ధులు, NRI'S లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & చీర్యాల్. మీన్స్ భోజన వసతి. 7981467036, 939103 9990, 6281125552 [H-783398]

CHANGE OF NAME

■ I, ABDUL HAFEEZ KHAN, S/o. Late Abdul Majeed Khan, R/o. Hno:2-3-508/1/5,Akash Nagar, Amberpet, Hyd-13, have changed my name from BABU KHAN to ABDUL HAFEEZKHAN for all purposes. [SCA26012162]

Wanted

■ హైదరాబాద్: మాదాపూర్‌లో ఇంట్లో ఉండి సీనియర్ సిటిజన్‌ను చూసుకుంటూ ఇంటి & వంటపనిలో అనుభవం గల 55 సం.లలోపు వయస్సు గల మగమనిషి కావలెను. 8019188715. [SCA26012163]

■ శ్రీలక్ష్మి హోంకేర్ సంస్థ Hyd నందు వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పురుషులు కావలెను. జీ : 18,000 to 30,000. రూం+మీల్స్ ఫ్రీ. 9347148051 [SCA26012139]

■ Wanted GYM Technicians at Banjara hills, Hyderabad. Contact: 7997795333. [SCA26012160]

■ WANTED COMPUTER Technician Laptop/ Desktop Repair Knowledge Required Location: Lanco Hills, Salary: 15K to 50K. Call: 8006580065 [HA-03165]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 రెట్లు) ప్రతి అదనపు లైనుకు రూ. 540/- గమనిక: జస్టు మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

బిర్‌సుభాన్‌నగర్ 9912348016	రాజేంద్రనగర్ 9010202372
ఎల్.బి.నగర్ 9010244403	కూకట్‌పల్లి 9912225476
తార్నాక 9010202751	బాలానగర్ 9951602997
సికింద్రాబాద్ 9010299013	మల్కాజ్‌గిరి 9505507562
అమీర్‌పేట్ 9912225453	చందానగర్ 9912225453

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

డైరెక్ట్ సెల్లింగ్ ముసుగులో పాంజీ స్కీమ్‌లు

చట్టాన్ని దెబ్బతీయడానికే ఇండియన్ డైరెక్ట్ సెల్లింగ్ అసోసియేషన్

- వీటిపై పోలీసులకూ సరైన అవగాహన లేదు
- ఆ ఉత్పత్తులను రెండోసారి ఎవరూ కొనట్లేదు
- ఈ కేసులో డాక్యుమెంట్ల సుప్రీం కోర్టు దృష్టికి
- వెల్లడించిన సిట్ చీఫ్ ఎస్ఎం విజయ్‌కుమార్

సమావేశంలో సిట్ చీఫ్ విజయ్ కుమార్, కొత్వాల్ సజ్జనర్

సాక్షి, సిటీబ్యూరో: 'మనీ సర్క్యులేషన్ స్కీమ్స్‌ను నిషేధిస్తూ చేసిన చట్టానికి తూట్లు పొడుస్తూ దాన్ని దెబ్బతీయడానికే ఇండియన్ డైరెక్ట్ సెల్లింగ్ అసోసియేషన్ ఏర్పడింది. ఇది తనకున్న పలుకుబడి, డబ్బు వినియోగించి డైరెక్ట్ సెల్లింగ్ గైడ్ లైన్స్ జారీ చేయించింది. ఈ ముసుగులో అన్నీ పాంజీ స్కీమ్‌లే నడుస్తున్నాయి' అని క్యూ-నెట్ ముసుగు సంస్థ విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ కేసుల్ని దర్యాప్తు చేస్తున్న సిట్ చీఫ్ ఎస్ఎం విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కేసులో 32 మంది నిందితుల అరెస్టు నేపథ్యంలో ఆయన మనీ సర్క్యులేషన్ స్కీమ్స్‌కు సంబంధించి కీలకాంశాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ... 'మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ నిషేధ చట్టంపై సామాన్యులతో పాటు పోలీసులకు అవగాహన లేదు. ఇదే వాటి నిర్వాహకులకు బలంగా మారింది. ఓ సంస్థ చేతిలో మోసపోయిన వాళ్లు తప్పనిసరై మరికొందరినీ మోసం చేస్తున్నారు. తొలుత తమను నమ్మే వారితోనే పెట్టుబడులు పెట్టిస్తున్నారు. విహాన్ సంస్థ తన వద్ద పెట్టుబడి పెట్టిన వారికి కొన్ని ఉత్పత్తులను బలవంతంగా ఇస్తోంది. వీటిని రెండోసారి ఎవరూ ఖరీదు చేయట్లేదు. ఈ ప్రోడక్ట్స్‌లో ఒక్కటి కూడా ఆ సంస్థ తయారు చేయట్లేదు. 2019లో సైబరాబాద్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా రూ.9999కు విక్రయిస్తున్న ప్యాంట్ బిట్ మూలాలు వెతికాం. దానిపై ముద్రించి ఉన్న చిరునామా నాగ్‌పూర్ శివార్లలోని ఓ పూరి గుడిసెది. ఆ బిట్ విలువ రూ.200 కూడా ఉండదు. ఇలా ఉత్పత్తుల విక్రయం పేరుతో నాసిరకాలు అంటగడుతూ గుట్టుగా మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ నడిపిస్తున్నారు. మల్టీ లెవల్ మార్కెటింగ్ అనేది అక్రమం కాదు. అయితే మనీ సర్క్యులేషన్, పిరమిడ్ విధానంలో మరికొందరిని చేర్చాల్సి ఉండటం తదితరాలు మాత్రం నిషిద్ధం. ఇలాంటి స్కీమ్స్‌లో మోసపోయిన వాళ్లలో అనేక మంది ఎవరికి వారుగా మరికొన్ని స్కీమ్స్‌తో స్కామ్స్ చేస్తున్నారు. గతంలో నమోదైన అనేక కేసుల్లో క్యూ-నెట్ నిర్వాహకులు బాధితులను సంప్రదించి, డబ్బు ఆశ చూపి, రాజీ చేసుకున్నారు. ఈ కారణంగానే అనేక కేసులు చార్జ్‌షీట్ వరకు వెళ్లలేదు. క్యూ నెట్ బాధితులకు సంబంధించిన అనేక కేసులు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. డైరెక్ట్ సెల్లింగ్ గైడ్‌లైన్స్‌ను సవాల్ చేస్తూ క్యూ-నెట్ బాధిత సంఘం దాఖలు చేసిందీ పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ కేసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాలు, డాక్యుమెంట్లు సుప్రీం కోర్టుకు అందిస్తాం. ఈ స్కీమ్స్‌లో ఎవరూ చేరద్దు. ఇవి చట్టబద్ధమే అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారి పైనా చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు. ఇలాంటి స్కీమ్‌ను నిర్వహించిన ఓ ప్రమోటర్ గతంలో 'నగరం నిద్ర పోతున్న వేళ' అనే సినిమా కూడా తీశారంటే ఈ దందాలు ఏ స్థాయిలో ఉంటాయో అర్థం చేసుకోవచ్చని కొత్వాల్ వీసీ సజ్జనర్ పేర్కొన్నారు. ఇలాంటి స్కీమ్స్‌పై ఎవరికి సమాచారం ఉన్నా తమకు తెలపాలని కోరారు.

భారతీయ తాత్వికతకు రమణ మహర్షి ప్రతీక

చిక్కడపల్లి: భారతీయ తాత్వికతకు రమణ మహర్షి ప్రతీక అని చారిత్రక నవలా చక్రవర్తి ఆచార్య ముదిగొండ శివ ప్రసాద్ అన్నారు. ప్రముఖ అధ్యాత్మిక వేత్త మద్దాళి సుబ్బారావు శతజయంతి మహోత్సవ ప్రారంభ కార్యక్రమం సోమవారం రాత్రి త్యాగరాయ గానసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు రచించిన భగవాన్ గ్రంథాన్ని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. తొలుత నిర్వహించిన సంగీత విభావరి అలరించింది. ప్రపంచంలో సుదీర్ఘమైన సాంస్కృతిక ప్రస్థానానికి మూలం భారతీయ సంస్కృతి అన్నారు. ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రాయసం వెంకట్రామయ్య, హర్షవర్ధన్, రఘురాం, శివరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం

మాట్లాడుతున్న ప్రఫుల్ రామ్‌రెడ్డి

పంజగుట్ట: ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ప్రస్తుత బడ్జెట్‌లో కూడా ఉద్యమకారుల ప్రస్తావన తీసుకురాకపోవడం దారుణమని తెలంగాణ ఉద్యమ సంఘాల సమన్వయ వేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం వెటనే ప్రకటన చేయాలని, లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రామ్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ ఓరుగంటి ఆనంద్‌లు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, 25 వేల గౌరవ భృతి, హెల్త్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క హామీని నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఉసురు తాకి పోయిందని ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఒక చట్టబద్ధమైన కమిటీ వేయాలని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో ఉద్యమకారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు.

హెచ్‌సీయూ,డీసీఓ మధ్య ఒప్పందం

కార్యక్రమంలో హెచ్‌సీయూ, డీసీఓ ప్రతినిధులు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, తెలంగాణ రాష్ట్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందినరాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్(డీసీఓ) మధ్య అవగాహన ఒప్పందం సోమవారం కుదిరింది. అధునాతన సెన్సస్ మైక్రో-డేటా వర్క్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు ఈ రెండు సంస్థలు ఈ ఒప్పందాన్ని కుదర్చుకున్నాయి. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో సెన్సస్ సేకరించిన నమూనా మైక్రో-డేటాపై పరిశోధన కోసం ఒక ప్రత్యేక వర్క్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తారు. కార్యక్రమంలో డీసీఓ డైరెక్టర్ భారతి హొళికేరి, డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆర్ జ్ఞానశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజీవ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్(ఐటీ) గుర్విందర్‌సింగ్ పాల్గొన్నారు.

7 తులాల బంగారు.. రూ.8 లక్షల నగదు చోరీ

ఇంట్లోని వస్తువులను చిందరవందరగా పడేసిన దొంగలు

అత్తాపూర్: ఓ ఇంట్లో దొంగలు చోరబడి బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్లారు. అత్తాపూర్ పోలీసులు తెలిపిన మేరకు.. నౌ నెంబర్ జలాల్ బాబానగర్‌లో నివాసముండే ఫిరోజ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఆదివారం రాత్రి బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. తెల్లవారుజామున కుటుంబసభ్యులు వచ్చి సీసీ కెమెరాలు మరోవైపునకు జరిగినట్లు గమనించారు. తలుపు తాళాలను బద్దలు కొట్టి ఇంట్లోకి చోరబడి అల్మారాలోని రూ.8 లక్షల నగదు, ఏడు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలను సేకరించారు. ఐదుగురు దుండగులు ద్విచక్రవాహనాలపై వచ్చి చోరీ చేసినట్లు పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించారు. ఏసీపీ శ్రీనివాస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

అదుపు తప్పిన బస్సు.. స్తంభించిన ట్రాఫిక్

హిమాయత్‌నగర్: డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా నారాయణగూడ ఫ్లై ఓవర్‌పై సోమవారం రాత్రి ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్‌కు చెందిన బస్సు బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి ఆగిపోయింది. దీంతో నారాయణగూడ ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ భారీగా స్తంభించింది. విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు అత్తాపూర్ నుంచి మొదలై విద్యార్థులను దింపుకుంటూ హిమాయత్‌నగర్ మీదుగా ఈసీఐఎల్ వైపు వెళ్తుంది. కాగా బస్సులో ఉన్న ఐదుగురు విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. డ్రైవర్ రాజు గౌడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నారాయణగూడ అడ్మిన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

ఔటర్‌పై రోడ్డు ప్రమాదం.. మాగంటి కుమార్తెలకు గాయాలు

- ఔటర్‌పై డీసీఎంను ఢీ కొట్టిన కారు
- పెద్ద కూతురు అక్షరకు అందుతున్న చికిత్స
- చిన్న కూతురు దిశిర డిశ్చార్జి

అక్కా చెల్లెళ్లు అక్షర, దిశిర

మణికొండ: ఔటర్‌రింగ్ రోడ్డుపై ఆదివారం రాత్రి జరిగిన డీసీఎంను వెనక నుంచి ఢీ కొట్టిన కారు ప్రమాదంలో జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుమార్తెలు అక్షర, దిశిరలకు గాయాలయ్యాయి. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన మేరకు.. తమ మిత్రుడిని ఎయిర్‌పోర్ట్‌లో వదిలి రాత్రి 9.30 గంటల సమయంలో శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు వస్తున్న ఫార్చునర్ కారు పోలీస్ అకాడమి వద్దకు రాగానే ముందు వెళుతున్న డీసీఎం ఒక్కసారిగా వేగం తగ్గింది. దాంతో వేగంగా వస్తున్న పార్చునర్ కారు దాన్ని వెనకనుంచి ఢీ కొట్టింది. మిత్రుడు అరికెపూడి దుర్గ సాయి కారును నడుపుతుండగా, మాగంటి అక్షర నాగ ముందు కూర్చోగా వెనక సీట్లో మాగంటి దిశిర, మేడిపల్లి అభిరాంరెడ్డిలు కూర్చున్నారు. వీరంతా స్నేహితులే. ముందు కూర్చున్న అక్షరకు తీవ్ర గాయాలు కావటంతో ఆదివారం రాత్రి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్షరకు డాక్టర్లు చికిత్స అందిస్తున్నారని, మిగతా ఇద్దరు మిత్రులు రాత్రే ఇంటికి వెళ్లిపోగా సోమవారం దిశిరను డిశ్చార్జి చేశారు.

యువకుడి దారుణ హత్య

పాతకక్షల నేపథ్యంలో అంతం చేసిన స్నేహితులు

హత్యకు గురైన సయ్యద్ లాయిక్ (ఫైల్)

సంతోష్‌నగర్: పాత కక్షల కారణంగా ఓ యువకుడిని స్నేహితులే కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి సంతోష్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంతోష్‌నగర్ ఏసీపీ ఠాకూర్ సుఖ్‌దేవ్ సింగ్ తెలిపిన మేరకు.. హఫీజ్‌బాబానగర్ గుల్షన్ ఎక్బాల్ కాలనీ ప్రాంతానికి చెందిన మెకానిక్ సయ్యద్ లాయిక్ (26)కు అజీబుల్ రెహమాన్, ఆదిల్, సల్మాన్, ముజీమ్ మామ్లాలు స్నేహితులు. గతంలో వీరి మధ్య గొడవలు జరిగాయి. పలు కేసుల్లో జైలుకు కూడా వెళ్లి వచ్చారు. గతంలో సయ్యద్ లాయిక్ స్నేహితులను బెదిరించాడు. దీంతో వారు లాయిక్‌పై కక్షను పెంచుకొని చంపాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో సంతోష్‌నగర్ ఫూల్‌బాగ్ జీకే ఫంక్షన్ హాల్ వెనుకవైపు ఉన్న శ్మశానవాటిక వద్ద మద్యం తాగేందుకు స్నేహితులంతా కలిసి లాయిక్‌ను రప్పించారు. అందరూ కలిసి మద్యం తాగారు. మాట మాట పెరగడంతో విచక్షణ కోల్పోయిన అలీబుల్ రెహామాన్, ఆదిల్, సల్మాన్, ముజీమ్ మామ్లాలు మరికొందరితో కలిసి లాయిక్‌పై కత్తులతో దారుణంగా దాడి చేసి హత్య చేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంతోష్‌నగర్ డివిజన్ ఏసీపీ ఠాకూర్ సుఖ్‌దేవ్ సింగ్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలను సేకరించారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గుడ్లురిమి చూశాడని దాడి

నాంపల్లి: ఓ విద్యార్థిపై మరో ఐదుగురు విద్యార్థులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ సంఘటన హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఆగాపురాలో నివాసముండే ఆమేర్ మల్లేపల్లిలోని అన్వర్ ఉలూం కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన రెహాన్‌తో పాటు మరో నలుగురు విద్యార్థులు అమేర్‌కు స్నేహితులు. వీరందరూ సోమవారం స్థానికంగా ఉండే ఓ వీధిలో కలుసుకున్నారు. ఈ క్రమంలో అమేర్ అనే విద్యార్థి రెహాన్‌పై కనుగుడ్లతో ఉరిమి చూశాడు. దీంతో రెహాన్, మరో నలుగురు విద్యార్థులు మూకుమ్మడిగా అమేర్‌పై దాడి చేశారు. ఈ ఘర్షణలో అమేర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతె బాధితుడు హబీబ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకృష్ణదేవరాయలది సంక్షేమ పాలన

కార్యక్రమంలో పాల్గొన్న కోలేటి దామోదర్‌గుప్తా, జనార్ధనమూర్తి, కొల్లి నాగేశ్వర్‌రావు తదితరులు

చిక్కడపల్లి: విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన శ్రీ కృష్ణ దేవరాయలు తెలుగుభాషకు ప్రాముఖ్యత నిచ్చారని రాష్ట్రపోలీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అ